సాక్షి

అల్లూరి సీతారామరాజు జిల్లా

బుధవారం : 28 : జూన్ : 2023

I



నేటి నుంచి చందనం అరగదీత

సింహగిరిపై శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో బుధవారం నుంచి తుది విడత చందనం అరగదీత ప్రారంభం కానుంది.

IIలో



గంజాయి స్వాధీనం

వై.రామవరం మండలం మంగంపాడు నుంచి మహారాష్ట్రకు తరలిస్తున్న గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

IIలో



ఆరోగ్యమస్తు

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం పేద, మధ్య తరగతి ప్రజల పాలిట వరంగా మారింది.

IIIలో

న్యూస్‌రీల్

వైద్యపరమైన సమస్యల పరిష్కారానికి వినతి



రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ముఖ్యకార్యదర్శి కృష్ణబాబుతో ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

అరకులోయ రూరల్: గిరిజన ప్రాంతంలో వైద్య పరమైన సమస్యలను రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ చీఫ్ సెక్రటరీ ఎంటీ కృష్ణబాబు దృష్టికి తీసుకువెళ్లినట్టు అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ తెలిపారు. అరకులోయ పర్యటనలో భాగంగా స్థానిక ఏపీ టూరిజం హరితలో మంగళవారం కలిసినట్టు ఆయన పేర్కొన్నారు. సమస్యలు పరిష్కారానికి హామీ ఇచ్చారని ఆయన తెలిపారు.

డిగ్రీలో ప్రవేశాలకు గడువు పొడిగింపు

చింతూరు: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు వచ్చేనెల 5వ తేదీ వరకు గడువు పొడిగించినట్లు ప్రిన్సిపాల్ రత్నమాణిక్యం తెలిపారు. ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచి డిగ్రీ సింగిల్ మేజర్ సబ్జెక్ట్ విధానం ప్రారంభం అవుతుందని ఆయన పేర్కొన్నారు. బీఏ ఎకనామిక్స్, బీఏ హిస్టరీ, బీకాం జనరల్ విత్ కంప్యూటర్ అప్లికేషన్స్, బీఎస్సీ కంప్యూటర్ సైన్స్, బీఎస్సీ జువాలజీ, బీఎస్సీ కెమిస్ట్రీ, సింగిల్ మేజర్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ నిమిత్తం కళాశాలలో ఉచిత రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించామని, వచ్చే నెల 7 నుంచి 12 వరకు వెబ్ ఆప్షన్లు కళాశాలలో ఉచితంగా నమోదు చేసుకోవచ్చని ప్రిన్సిపాల్ తెలిపారు. 16న సీట్ల కేటాయింపు, 17 నుంచి తరగతులు ప్రారంభమవుతాయని ఆయన తెలిపారు.

విద్యార్థులు లక్ష్యంతో చదవాలి

- సాహస యాత్రికుడు హరిష్‌కుమార్



చెండా హరిష్‌కుమార్‌ను జ్ఞాపికతో సత్కరిస్తున్న హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

పెదబయలు: విద్యార్థులు లక్ష్యంతో చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని సాహస యాత్రికుడు చెండా హరిష్‌కుమార్ కోరారు. మంగళవారం స్థానిక గిరిజన సంక్షేమ బాలూర పాఠశాల–1 తల్లిదండ్రుల సమావేశంలో ఈ మాసపు అతిథి కార్యక్రమంలో భాగంగా హరిష్‌కుమార్‌ను సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెదబయలు మండలం నుంచి 18 రోజుల పాటు 12 రాష్ట్రాల మీదుగా 6,400 కిలోమీటర్లు ప్రయాణించినట్లు తెలిపారు. ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకొని మంచి భవిష్యత్తు ఏర్పరచుకోవాలని కోరారు. హెచ్‌ఎం టి.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

జాబ్‌మేళాలో 23 మంది ఎంపిక



రంపచోడవరం డిగ్రీ కళాశాలలో జాబ్‌మేళాలో పాల్గొన్న యువత

రంపచోడవరం: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం మినీ జాబ్ మేళా నిర్వహించారు. కేర్ ఫర్ యూ, డిమార్ట్ కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూ చేశారు. జాబ్ మేళాలో 61 మంది నిరుద్యోగ యువత పాల్గొనగా 23 మంది ఎంపిక చేసినట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి జి. ప్రశాంత్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్ రవికిరణ్ , చక్రవర్తి , వెంకటేష్, స్కిల్ డవలప్‌మెంట్ కోఆర్డినేటర్లు ఆనంద్ బాబు, కళ్యాణి, మహాలక్ష్మి, ప్లేస్ మెంట్ ఎగ్జిక్యూటివ్ ఎం. సతీష్ కుమార్ పాల్గొన్నారు.

అప్పన్నను దర్శించుకున్న భారత క్రికెటర్ భరత్



సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామిని మంగళవారం భారత క్రికెటర్ కె.ఎస్. భరత్ సతీసమేతంగా దర్శించుకున్నారు. ఆలయంలోని కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకున్నారు.

ప్రకృతి గీసిన చిత్రం



వేసవిలో ఆకులు రాల్చిన చెట్లు



ప్రస్తుతం పచ్చదనంతో కళకళలాడుతున్న చెట్లు

తరలిరాద తనే వసంతం తన దరికి రాని వనాల కోసం అంటూ ఆశావహ దృక్పథాన్ని చాటేలా రాసిన గీతం ఈ రెండు చిత్రాలను చూస్తే ముమ్మాటికీ నిజమేననిపిస్తుంది. రెండు నెలల క్రితం ఎండలకు ఎండిపోయి కళావిహీనంగా కనపడిన ప్రకృతి నేడు పచ్చదనం నిండి కళకళలాడుతూ అందంగా కనిపిస్తోంది. మన్యంలోని చింతూరు, మారేడుమిల్లి రహదారిలో గల అటవీప్రాంతంలో నాడు మండు వేసవిలో, నేడు తొలకరిలో కనిపించిన దృశ్యమిది. ప్రస్తుతం పచ్చదనం పరుచుకున్న చెట్లు చూపరులను ఎంతో ఆహ్లాద పరుస్తున్నాయి. – చింతూరు

ఓహో మేఘమాల



అనంతగిరిలో కనువిందు చేస్తున్న మేఘాలు

అనంతగిరి : మండల కేంద్రంలో మంగళవారం మేఘాలు కనువిందు చేశాయి. ప్రకృతి నడుమ రెండు కొండల మధ్య ఆనుకుని మేఘాలు దర్శనమిచ్చాయి. అరకు–విశాఖ ప్రధాన ఆనుకుని ప్రయాణిస్తున్న పర్యాటకులు మేఘాల అందాలను ఆస్వాదించారు. పలువురు పర్యాటకులు ఈ దృశ్యాలను తమ కెమెరాతో బంధించారు.

అమ్మ ఒడికి చేరే వేళ..!

- అర్హులైన విద్యార్థులందరికీ జగనన్న అమ్మ ఒడి
- నేడు తల్లుల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ
- నాలుగో ఏడాది వరుసగా ఆర్థిక సాయం
- జిల్లాలో 1,01,170 మందికి చేకూరనున్న లబ్ధి



అమ్మ ఒడి డబ్బులు అందుకోనున్న తల్లులు

అమ్మ ఒడి లబ్ధిదారుల వివరాలు

విద్యార్థుల సంఖ్య	నిధులు
గతేడాది 99,703	రూ.149.76 కోట్లు
ఈ ఏడాది 1,01,170	రూ.151.76 కోట్లు

సాక్షి,పాడేరు: పేదల విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వం నాలుగో విడత అమ్మఒడి నిధుల విడుదలకు రంగం సిద్ధం చేసింది. ఈనెల 28న విద్యార్థుల తల్లుల బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేయనుంది. గతంలో అనేకమంది పేదలు ఆర్థిక ఇబ్బందుల కారణంగా తమ పిల్లలను బడికి పంపేవారుకాదు. బడికి ఫీజులు, పుస్తకాలు, ఇతర వస్తువులకు పెద్ద మొత్తం ఖర్చుచేయాలని భయపడేవారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాసంకల్ప యాత్రలో నిరుపేదల సమస్యలను ప్రత్యక్షంగా చూసి తన ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రతి విద్యార్థి చదువుకోవాలనే ఉద్దేశంతో అమ్మ ఒడి పథకాన్ని ప్రవేశపెట్టారు. చదువుకు పేదరికం అడ్డుకారాదంటూ జగన్ తీసుకున్న ఈ నిర్ణయం ఎంతోమంది కుటుంబాల్లో వెలుగులు నింపింది.

ప్రతిష్ఠాత్మకంగా..

పేదవిద్యార్థుల విద్యాభివృద్ధి లక్ష్యంగా సీఎం జగన్ మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారు. నవరత్నాల పథకాలలో ప్రధానమైన అమ్మఒడి పథకాన్ని ప్రతిష్ఠాత్మకంగా అమలుజేస్తున్న ప్రభుత్వం నాల్గోవ విడతగా ఈ ఏడాది కూడా జిల్లాలో 1,01,170 మంది విద్యార్థిని, విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.151కోట్ల 75 లక్షల 50 వేలు బుధవారం జమ చేయనుంది. గత ప్రభుత్వంలో పేదలంతా తమ పిల్లలను చదివించుకునేందుకు అనేక ఇబ్బందులు పడేవారు.ఆర్థిక ఇబ్బందులతో కనీసం నోట్ పుస్తకాలు కూడా కొనే స్తోమత లేక తమ పిల్లలను బడులకు పంపలేకపోయేవారు. గత పాలకులు విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించారు. దీంతో ప్రాథమిక స్థాయిలోనే డ్రాపౌట్లు అధికంగా ఉండేవి. ప్రస్తుత ప్రభుత్వం అమ్మఒడి పథకం ప్రవేశపెట్టడంతో చిన్నారుల చదువులకు చక్కటి ఆర్థిక ప్రోత్సాహాన్ని ప్రభుత్వం అమలుజేయడంతో తల్లిదండ్రుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. డ్రాపౌట్ల సంఖ్య భారీగా తగ్గింది. తమ పిల్లలను రోజూ ప్రభుత్వ బడులకు పంపడాన్ని తల్లులు అలవాటు చేసుకున్నారు. ఈ మూడేళ్లలో విద్యా ప్రమాణాలు కూడా పెరిగాయి. బడిఈడు పిల్లలంతా తమ గ్రామాల్లోని బడులకు పోయి చక్కగా చదువుకుంటున్నారు.

సంక్షేమానికి తోడ్పాటు



అమ్మఒడి పథకం ద్వారా ప్రతి ఏడాది రూ.15వేల ఆర్థిక సాయం అందించడం వల్ల పిల్లల సంక్షేమానికి ఎంతో మేలు జరుగుతోంది.పాఠశాలలో పుస్తకాలతో పాటు యూనిఫాం, ఇతర సామగ్రి జగనన్న విద్యా కానుక ద్వారా తమ పిల్లలకు అందుతున్నాయి. అమ్మ ఒడి పిల్లల వ్యక్తిగత అవసరాలకు ఉపయోగపడుతోంది,

– పాంగి సత్యవతి, సూకురు, హుకుంపేట మండలం

అమ్మఒడి గొప్ప సాయం



గిరిజన ప్రాంతాల్లో తమలాంటి పేద కుటుంబాలకు అమ్మఒడి పథకం గొప్ప సాయంలా మారింది. తమ పిల్లలను క్రమంగా తప్పకుండా పాఠశాలలకు పంపుతున్నాం. అమ్మఒడి ఆర్థిక సాయం నగదులో కొంత మొత్తాన్ని పిల్లల పేరిట బ్యాంకుల్లో పొదుపు చేస్తున్నాం. ఈ మొత్తాన్ని పిల్లల ఖర్చులకు ఉపయోగిస్తున్నాం.

– కిముడు ఈశ్వరి, గరుడాపల్లి, హుకుంపేట మండలం

అర్హులందరికీ వర్తింపు



జిల్లాలోని అర్హులైన విద్యార్థిని, విద్యార్థులందరికీ అమ్మఒడి పథకాన్ని అమలు చేస్తున్నాం. పథకం పొందేందుకు ఎలాంటి సాంకేతిక సమస్యలు ఉన్నా సచివాలయాల్లోని వెల్ఫేర్ అసిస్టెంట్లు, వలంటీర్లను సంప్రదించాలి. పాఠశాలల హెచ్‌ఎంల వద్ద జాబితాలు ఉన్నాయి. వాటిలో పేర్లు లేకున్నా ఆందోళన చెందవద్దు. సాంకేతిక సమస్యలను సరిచేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పిస్తుంది.

– సలీమ్‌బాషా, జిల్లా విద్యాశాఖాధికారి, పాడేరు

లోపాలు లేకుండా భూ రీసర్వే



మాట్లాడుతున్న కలెక్టర్ సుమిత్‌కుమార్

సాక్షి, పాడేరు: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న భూ రీసర్వే ప్రక్రియ ఎటువంటి లోపాలు లేకుండా చేపట్టాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లాలోని అన్ని మండలాల తహసీల్దార్లు, సర్వేయర్లతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. రీసర్వేలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నోటీసులు జారీచేసిన రైతుల నుంచి అభ్యంతరాలను స్వీకరించారు. తప్పులు లేకుండా భూ రీసర్వే చేపట్టాలని ఆదేశించారు. గ్రామ సరిహద్దులు, ప్రభుత్వ భూములు, ప్రైవేటు భూములు కచ్చితంగా గుర్తించాలని సూచించారు. వివాదాలకు తావులేకుండా సర్వే జరగాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం ఐటీడీఏ పీవో సూరజ్‌గనోరే, సబ్‌కలెక్టర్ శుభం బన్సల్, డీఆర్వో అంబేడ్కర్, సర్వే సహాయకులు మోహన్‌రావు పాల్గొన్నారు.

రైతుల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

జాయింట్ కలెక్టర్ శివ శ్రీనివాస్



మర్ధగుడలో గిరిజన రైతులతో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ శివశ్రీనివాస్

అనంతగిరి: రైతులు ఆర్థికంగా ఎదగాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ శివశ్రీనివాస్ కోరారు. మండలంలోని ఎగువశోభ పంచాయతీలో మర్ధగుడ గ్రామంలోని బుధవారం రాగులసాగుపై అవగాహన కార్యక్రమంలో భాగంగా గిరిజన రైతులతో ఆయన మాట్లాడారు. రాగుల పంటలపై రైతులు ప్రత్యేక దృష్టిసారించాలని, ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లుగానే రాగులు కొనుగోలుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఇందులో భాగంగా రైతు భరోసా కేంద్రాల్లో నాలుగు కిలోల రాగులు విత్తనాల బ్యాగ్‌ను ఉచితంగా అందజేస్తున్నారన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రాగుల సాగు చేపట్టాలని సూచించారు. రైతుల దగ్గర నుంచి మళ్లీ ప్రభుత్వమే మద్దతు ధరతో క్వింటా రాగులు రూ.3846 కొనుగోలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డీఎం గణేష్‌కుమార్, సచివాలయ అగ్రికల్చర్ అసిస్టెంట్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

గిరి ప్రదక్షిణ ఏర్పాట్ల పరిశీలన

కొత్త ఘాట్‌రోడ్డు ముఖద్వారం వద్ద కూడా కొబ్బరి కాయలు కొట్టేలా ఏర్పాట్లు



తొలి పావంచా వద్ద ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఈవో త్రినాథరావు



మాధవధార వద్ద ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న ఈవో త్రినాథరావు

సింహాచలం: వచ్చే నెల 2న జరిగే గిరి ప్రదక్షిణకు సంబంధించి జరుగుతున్న ఏర్పాట్లను మంగళవారం సింహాచలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు, ఇంజినీరింగ్ అధికారులతో కలిసి ఈవో వి.త్రినాథరావు పరిశీలించారు. గిరి ప్రదక్షిణ మార్గంలో పర్యటించారు. ప్రదక్షిణ ప్రారంభమయ్యే కొండదిగువ తొలి పావంచా వద్ద జరుగుతున్న ఏర్పాట్లు, భక్తులు కొబ్బరికాయలు కొట్టేందుకు ఏర్పాటు చేస్తున్న ర్యాంపులను పరిశీలించారు. మాధవధార, లుంబినీ పార్కు ప్రాంతాలను పరిశీలించి అక్కడ చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేశారు. కలెక్టర్, పోలీస్ కమిషనర్ సూచనల మేరకు పాత అడవివరం జంక్షన్‌కు సమీపంలోని కొత్తఘాట్ ముఖద్వారం వద్ద కూడా భక్తులు కొబ్బరికాయలు కొట్టి ప్రదక్షిణ ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. హనుమంతవాక నుంచి బీఆర్‌టీఎస్ రోడ్డులో వచ్చే భక్తులందరికీ ఈ విధానం ఉపయుక్తంగా ఉంటుందన్నారు. కొత్త ఘాట్ రోడ్డు ముఖ ద్వారం వద్ద స్వామి నమూనా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. తొలి పావంచా వద్ద, కొత్తఘాట్ రోడ్డు ముఖద్వారం వద్ద కలిపి మొత్తం 100కి పైగా ర్యాంపులు ఏర్పాటు చేసేందుకు నిర్ణయం తీసుకున్నారు. కొబ్బరి కాయలు కొట్టే భక్తుల మధ్య తోపులాటలు లేకుండా తొలి పావంచా వద్ద 20కిపైగా క్యూలు ఏర్పాటు చేస్తున్నారు. ట్రస్ట్ బోర్డు సభ్యులు సంపంగి శ్రీనివాసరావు, సువ్వాడ శ్రీదేవి, వారణాసి దినేష్‌రాజ్, ఈఈలు శ్రీనివాసరాజు, రాంబాబు, ఏఈవో రమణమూర్తి, సీనియర్ అసిస్టెంట్ వరహాలరావు, పీఆర్వో నాయుడు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల ఆకస్మిక తనిఖీ

నాడు-నేడు పనులను పరిశీలించిన డీడీ కొండలరావు



అలగాం పాఠశాలలో నాడు-నేడు పనులను పరిశీలిస్తున్న పాడేరు డీడీ కొండలరావు

జి.మాడుగుల: మండలంలో పెదలోచలి,పెదలువ్వాసింగి పంచాయతీల్లో మారుమూల గిరిజన గ్రామాల్లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను మంగళవారం పాడేరు గిరిజన సంక్షేమ శాఖ డీడీ కొండలరావు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. పెదలోచలి పంచాయతీ జర్రాయిలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఆయన సందర్శించారు. పెదలువ్వాసింగి పంచాయతీ అలగాం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నాడు-నేడు పనులను ఆయన పరిశీలించి పనులు సక్రమంగా జరగకపోవడంతో ఉపాధ్యాయుడిపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలలో నాడు-నేడు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్‌ను ఆయన ఆదేశించారు. జి.మాడుగులలో ఆశ్రమ పాఠశాలల హెచ్‌ఎంలు, వెల్ఫేర్ అసిస్టెంట్లకు ఆయన సమావేశం నిర్వహించారు. జగనన్న విద్యాకానుక కిట్లను మండలంలో అన్ని పాఠశాలలకు సరఫరా చేయాలని, అమ్మఒడి బయోమెట్రిక్ అథెంటికేషన్ శతశాతం పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. స్థానిక జీసీసీ ఎంఎల్‌ఎస్ పాయింట్ గోదామును ఆయన సందర్శించారు. ఇటీవల ఆశ్రమ పాఠశాలలకు సరఫరా చేసే సరుకుల టెండర్ల మేరకు ఆయా సరుకుల నాణ్యతను ఆయన పరిశీలించారు. అన్ని పాఠశాలలు నిర్వాహకులు ఇవే నాణ్యత సరుకులు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. సరుకుల్లో నాణ్యత లోపిస్తే తిరిగి పంపించేయాలని ఆయన తెలిపారు. ఏటీడబ్ల్యూవో తిరుపాల్, వివిధ పాఠశాలల హెచ్‌ఎంలు, వెల్ఫేర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

వైఎస్సార్ సంపూర్ణ పోషణపై అవగాహన అవసరం



సమావేశంలో మాట్లాడుతున్న సీడీపీవో రమణి

చింతపల్లి: వైఎస్సార్ సంపూర్ణ పోషణపై అవగాహన కలిగి ఉండాలని ఐసీడీఎస్ పీడీపీవో రమణి ఆదేశించారు. మంగళవారం స్థానిక సీడీపీవో కార్యాలయంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎంలు, మహిళా పోలీసులతో నిర్వహించిన సమావేశంలో పలు సూచనలు చేశారు. ప్రభుత్వం అందిస్తున్న సంపూర్ణ పోషణ పథకం విజయవంతంగా అమలుచేసేందుకు ప్రత్యేక చర్యలు చేపడతామన్నారు. ఎంపీడీవో ఆశాజ్యోతి మాట్లాడుతూ ఆయా కేంద్రాల పరిధిలో ఉన్న చిన్నారులను యాప్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఏఎన్ఎంలు, మహిళా పోలీసులు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా ముగిసిన మోదకొండమ్మ ఉత్సవాలు



మోదకొండమ్మతల్లి ఉత్సవ ఘటాలను ఊరేగిస్తున్న గిరిజనులు



మోదకొండమ్మతల్లి

సాక్షి,పాడేరు: మండలంలోని గుత్తులపుట్టులో మోదకొండమ్మతల్లి ఉత్సవాలు మంగళవారం రాత్రితో ఘనంగా ముగిశాయి. గుత్తులపుట్టు సంతబయలులోని సతకంపట్టు వద్ద కొలువుదీరిన మోదమ్మ ఘటాలకు భక్తులు మూడు రోజుల నుంచి ఉత్సవాలు జరుగుతున్నాయి. మంగళవారం అమ్మవారికి మట్టి ఘటాలను సమర్పించారు. సాయంత్రం అమ్మవారి అనుపు ఉత్సవాన్ని వర్షంలోనూ అత్యంత ఘనంగా జరిపారు. గ్రామ పురవీధుల్లో అమ్మవారి ఘటాలను ఊరేగించారు. తీన్‌మార్ డప్పు వాయిద్యాలు హోరెత్తాయి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాగెని బాబూ రావు పడాల్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు సాగెని బొంజు పడాల్, సీని యర్ వైద్యుడు కిముడు లీలా ప్రసాద్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల పనితీరు భేష్

- విద్యార్థుల పఠనా సామర్థ్యం ప్రశంసనీయం
- ఉమ్మడి విశాఖ జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర
- బొండ్రుగూడ ప్రాథమిక పాఠశాల సందర్శన



బొండ్రుగూడ పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడుతున్న జెడ్పీ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర



జోలాపుట్టు జెడ్పీ పాఠశాలలో నాడు నేడు పనులను పరిశీలిస్తున్న జెడ్పీ చైర్ పర్సన్ సుభద్ర

ముంచంగిపుట్టు: మండలంలోని బొండ్రుగూడ ప్రాథమిక పాఠశాలలో విద్యాప్రమాణాలు, ఉపాధ్యాయుల పనితీరు భేష్‌గా ఉన్నాయని ఉమ్మడి విశాఖ జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర ప్రశంసించారు. మండలంలో గల జోలాపుట్టు పంచాయతి బొండ్రుగుడ ప్రాథమిక పాఠశాలను మంగళవారం ఆమె సందర్శించారు. విద్యార్థులంతా ఆంగ్లంలో మాట్లాడటం, ప్రశ్నలకు సమాధానాలు చెప్పడంతో ఆమె ఉపాధ్యాయులను అభినందించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విద్యా వ్యవస్థలో తీసుకువచ్చిన మార్పులు ఉత్తమ ఫలితాలు ఇస్తున్నాయన్నారు. ప్రభుత్వం పాఠశాలలో విద్యా ప్రమాణాలు గతంతో పోలిస్తే మెరుగుపడ్డాయని ఆమె అన్నారు. ఏటా నవోదయ, గురుకులం, ఈఎంఆర్‌సీ వంటి ప్రవేశ పరీక్షల్లో ఈ పాఠశాల విద్యార్థులే ఉత్తమ ర్యాంకులు సాధించడం గర్వకారణమన్నారు.

నాడు–నేడు పనులపై అసంతృప్తి

జోలాపుట్టు పంచాయతీ కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న నాడు– నేడు పనులను జెడ్పీ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర పరిశీలించారు. పనులు అసంపూర్తిగా ఉండడంతో ఆగ్రహానికి గురయ్యారు. నత్తనడకగా పనులు జరగడం, నాణ్యత ప్రమానాలు పాటించకపోవడంపై అధికారుల పర్యవేక్షణ లోపం కనిపిస్తోందన్నారు. నిబంధనలు, నాణ్యత ప్రమాణాలు పాటించకుంటు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ ఆశయ సాధనకు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యా కమిటీ చైర్మన్, అధికారులు కీలక పాత్ర పోషించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సీతమ్మ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మల్లికార్జున్, ఎంపీటీసీలు కమల, సుబ్బలక్ష్మి, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ మణి తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

వాహనాల తనిఖీ



ఆటో డ్రైవర్లకు సూచనలిస్తున్న ఎస్‌ఐ గోపీనరేంద్రప్రసాద్

రాజవొమ్మంగి: మండల కేంద్రంలోని ఎస్‌ఐ గోపీ నరేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం వాహనాల తనిఖీ చేపట్టారు. ఆయన మాట్లాడుతూ వాహనచోదకులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, హెల్మెట్ ధరించాలని సూచించారు. అనంతరం ఆటో డ్రైవర్లు, యజమానులతో సమావేశం నిర్వహించారు. వాహనచోదకులు నిబంధనలు పాటించాలని, పరిమితికి మించి ప్రయాణికులను తరలించవద్దని సూచించారు. నిబంధనలు పాటించాలని, వాహనాలకు చెందిన అన్ని రికార్డులు దగ్గర ఉంచుకవోఆలని ఆదేశించారు. డ్రెస్‌కోడ్ పాటించాలని, అక్రమ రవాణాలకు పాల్పడితే కఠిన చర్యలు వుంటాయని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు.

విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈవో-2 మల్లేశ్వరరావు

గంగవరం: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, విద్యాభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను విధిగా పాఠశాలలకు పంపాలని ఎంఈవో-2 మల్లేశ్వరరావు అన్నారు. మంగళవారం స్థానిక గిరిజన సంక్షేమ బాలికోన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేవీకే కిట్లు, అమ్మఒడి పథకాలు గురించి వివరించారు. హెచ్‌ఎంలు చిన్నారెడ్డి, ర్యూన్సీహేన్సన్, విద్యాకమిటీ చైర్మన్‌లు తల్లిదండ్రులు పాల్గొన్నారు. టీకులవీధి స్కూల్ కాంప్లెక్స్‌లో హెచ్‌ఎం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. వివిధ పాఠశాలల్లో తల్లిదండ్రుల సమావేశాలు నిర్వహించారు.

ప్రతిభా కాంతి పుంజాలుగా నిలవండి





మాట్లాడుతున్న హెచ్‌పీసీఎల్ చైర్మన్, ఎండీ పుష్ప్‌కుమార్ జోషి, తరగతుల ప్రారంభోత్సవానికి హాజరైన విద్యార్థులు

- విద్యార్థులకు హెచ్‌పీసీఎల్ చైర్మన్ జోషి పిలుపు
- ఐఐఎంవీ ఎంబీఏ, పీహెచ్‌డీ తరగతుల ప్రారంభం

ఏయూక్యాంపస్: విద్యార్థులు ప్రతిభా కాంతి పుంజాలుగా నిలవాలని హెచ్‌పీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పుష్ప్‌కుమార్ జోషి పిలుపునిచ్చారు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ విశాఖపట్నం ఎంబీఏ 9వ బ్యాచ్, పీహెచ్‌డీ 5వ బ్యాచ్ తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ జీవితంలో ఒక ఉన్నత దశకు మీరు అడుగు పెట్టారని, రెండేళ్ల ఈ ప్రయాణం భవిష్యత్ జీవితాన్ని నిర్దేశిస్తుందన్నారు. ఐఐఎం విశాఖపట్నంలో ప్రవేశం పొందడంలో విద్యార్థుల తల్లిదండ్రుల కృషి, సహకారాన్ని మరువలేమన్నారు. ఇక్కడ ప్రవేశం పొందిన వారిలో ఇంజినీరింగ్ విద్యను పూర్తి చేసిన వారు అధికంగా ఉండటం తాను గమనించినట్లు చెప్పారు. సమాచారం ఉపయుక్తంగా నిలుపుకుంటూ పొందే అనువర్తిత జ్ఞానమే సంపదగా మారుతుందన్నారు. ఐఐఎంవీలోని నాణ్యమైన బోధన సిబ్బంది విద్యార్థుల విజయాలను అపరిమితం చేస్తారనే నమ్మకం తనకుందన్నారు. తెలుసుకోవడం, అనువర్తించడం, వినియోగించడం అనే మూడు అంశాలు వ్యక్తి ప్రగతిని ఉపయుక్తంగా నిలుస్తాయన్నారు. ప్రతీ విద్యార్థికి ఒక ప్రత్యేక సామర్థ్యం, నైపుణ్యం ఉంటుందని, దానిని వెలికితీసే ప్రయత్నం జరగాలన్నారు. శాస్త్ర అంశాలను లోతుగా అధ్యయనం చేయడం అలవాటు చేసుకోవాలన్నారు. సరైన ప్రశ్నలు అడగటం చాలా అవసరమని, వినడంలో కొత్త జ్ఞానం అలవడుతుందన్నారు. ఐఐఎం విశాఖపట్నం డైరెక్టర్ ఆచార్య ఎం.చంద్రశేఖర్ మాట్లాడుతూ బాధ్యతాయుత ప్రవర్తన పెద్ద సంపదగా నిలుస్తుందన్నారు. ఆలోచనలు, చేతల్లో స్పష్టత కలిగి ఉండాలన్నారు. క్రమశిక్షణ, సానుకూల ఆలోచనలతో పనిచేయడం అలవాటు చేసుకోవాలన్నారు. ప్రతీ విద్యార్థిలో ప్రొఫెషనల్ స్కిల్స్ వృద్ధి చేయడం లక్ష్యంగా పని చేస్తున్నామని, అదే సమయంలో సామాజిక నైపుణ్యాలను సైతం పెంపొందిస్తామన్నారు. అకడమిక్ ప్రగతి సాధించిన 2022–24 బ్యాచ్ ఎంబీఏ విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లు, నగదు పురస్కారాలు ప్రదానం చేశారు. ఆచార్య మిలన్ కుమార్, ఆచార్య బి.శ్రీరంగాచార్యులు, ఆచార్య ఎం.వి అనూరాధ ప్రసంగించారు.

70 శాతం ఇంజినీరింగ్ చదివిన వారే..

ఐఐఎంవీలో 2023–25 విద్యా సంవత్సరానికి ప్రవేశం పొందిన వారిలో 70 శాతం మంది ఇంజినీరింగ్ విద్యను అభ్యసించిన వారు ఉండటం విశేషం. మేనేజ్‌మెంట్ విద్య చదివిన వారు 5 శాతం, సైన్స్ కోర్సులు చదివిన వారు 10 శాతం, ఆర్ట్స్ కోర్సుల వారు 4 శాతం, కామర్స్ వారు 11 శాతం మంది ఉన్నారు. మెత్తం 380 మంది విద్యార్థులు ఈ విద్యా సంవత్సరంలో ప్రవేశాలు పొందారు. వీరిలో 61 శాతం విద్యార్థులు, 39 శాతం విద్యార్థినులు ఉన్నారు. దేశ వ్యాప్తంగా 26 రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు ఐఐఎంవీని ఎంపిక చేసుకున్నారు. మహారాష్ట్ర నుంచి అత్యధికంగా 68 మంది ప్రవేశాలు పొంది ప్రథమ స్థానంలో నిలవగా, మన రాష్ట్రం నుంచి 33 మంది ప్రవేశాలు సాధించి మూడవ స్థానంలో నిలిచింది. పీజీపీ కోర్సులో ప్రవేశం పొందిన వారిలో 47 శాతం మంది ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగంలో పని చేసిన వారు, ఇంజినీరింగ్–ఇండస్ట్రియల్ రంగంలో 19 శాతం మంది, బ్యాంకింగ్‌లో 5 శాతం, రిటైల్‌లో 2 శాతం, ఎఫ్ఎంసీజీ, టెలికం, ఫార్మా–హెల్త్ రంగాల్లో పనిచేసిన అనుభవం కలిగిన వారు ఒక్కో శాతం ఉండగా, ఇతర రంగాల్లో పనిచేసిన అనుభవం కలిగిన వారు 27 శాతం మంది ఉన్నారు.

- పీహెచ్‌డీ కోర్సుల్లో ఈ విద్యా సంవత్సరానికి ఏడుగురికి ప్రవేశాలు కల్పించారు. వీరిలో ముగ్గురు ఇంజినీరింగ్, ఇద్దరు ఆర్ట్స్, మేనేజ్‌మెంట్, కామర్స్ రంగాల వారు ఒక్కరు చొప్పున ఉన్నారు. ప్రస్తుతం ప్రవేశాలు పొందిన వారిలో ఆరుగురు విద్యార్థులు ఉండగా, ఓ విద్యార్థిని ఉన్నారు. బిహార్, కర్నాటక, ఒడిశా, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ నుంచి ఒక్కొక్కరు, మన రాష్ట్రం నుంచి ఇద్దరు ప్రవేశాలు సాధించారు.

నేటి నుంచి చందనం అరగదీత

తుది విడతకు ఏర్పాట్లు

సింహాచలం: సింహగిరిపై శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో బుధవారం నుంచి తుది విడత చందనం అరగదీత ప్రారంభం కానుంది. వచ్చే నెల 3న ఆషాఢ పౌర్ణమిని పురస్కరించుకుని స్వామివారికి సమర్పించనున్న మూడు మణుగుల పచ్చి చందనాన్ని (125 కిలోలు) సమకూర్చేందుకు అరగదీత కార్యక్రమం చేపట్టనున్నారు. మంగళవారం ఆలయ ప్రధానార్చకుడు గొడవర్తి శ్రీనివాసాచార్యులు, ఏఈవో నరసింహరాజు, సూపరింటెండెంట్ నరసింగరావు పర్యవేక్షణలో ఉద్యోగి రమణ చందనం చెక్కలను ముక్కలు కోశారు. కాగా ఏడాదిలో స్వామికి నాలుగు విడతలుగా మూడేసి మణుగుల(125కిలోల చొప్పున) పచ్చి చందనాన్ని సమర్పిస్తుంటారు. గత చందనోత్సవం రోజు రాత్రి, వైశాఖ పౌర్ణమి, జ్యేష్ఠ పౌర్ణమి రోజుల్లో చందనం సమర్పణ చేశారు. తుది విడతగా వచ్చేనెల 3న ఆషాఢ పౌర్ణమి రోజు స్వామికి చందన సమర్పణ చేస్తారు.

గంజాయి స్వాధీనం

ఏడుగురి అరెస్టు

మారేడుమిల్లి : వై.రామవరం మండలం మంగంపాడు నుంచి మహారాష్ట్రకు అక్రమంగా తరలిస్తున్న గంజాయిని మారేడుమిల్లి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్‌ఐ రాము తెలిపిన వివరాలివి. మహారాష్ట్రకు చెందిన దిగంబర్ చందు రాథోడ్, గిరీష్ దత్తాత్రే బన్సోడ్, ఆకాశ్ నగేష్ రాథోడ్, పవర్ సంతోష్ దిలీప్, ఆకాష్ మధుకర్ చవాన్, కృష్ణ చందు రాథోడ్, సోయల్ షేక్ అనే ఏడుగురు వ్యక్తులు మంగపాడుకు చెందిన మరిగెల్ అరుణ్ కుమార్ అనే వ్యక్తి నుంచి గంజాయి కొనుగోలు చేసి రెండు కార్లలో మంగంపాడు నుంచి మహారాష్ట్రకు తరలిస్తుండగా జీయంవలస జంక్షన్ వద్ద పోలీసులు పట్టుకున్నారు. వారి నుంచి ఆరు బ్యాగుల్లోని 20 కేజీల చొప్పున ప్యాకింగ్ చేసిన 120 కేజీల గంజాయిని పట్టుకున్నారు. నిందితులను అరెస్ట్ చేసి, గంజాయి రవాణాకు వినియోగించిన వాహనాలను సీజ్ చేశారు. వారి నుంచి ఏడు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. మరో నిందితుడు అరుణ్‌కుమార్ పరారయ్యాడని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ తెలిపారు. ఈ గంజాయి విలువ రూ.మూడు లక్షల అరవై వేలు ఉంటుందని తెలిపారు.

బొలేరో వాహనం బోల్తా



బోల్తాపడిన వాహనం



గాయపడిన ఈశ్వరమ్మ

గూడెంకొత్తవీధి : మండలంలోని దామనాపల్లి పంచాయతీ కట్టుపల్లి ఘాట్ రోడ్డులో మామిడి కాయలు తరలిస్తున్న బొలేరో వాహనం మంగళవారం అదుపుతప్పి బోల్తా పడింది. సంఘటనలో రింతాడ పంచాయతీ తీములబంధకు చెందిన వాడెలు దారఈశ్వరమ్మకు తలకు, కాళ్లకు తీవ్ర గాయాలవగా, అదే గ్రామానికి చెందిన అర్జున్, చిన్నారావు, రాజమ్మ, హాసిని, సావిత్రి, రమేష్‌లకు స్వల్ప గాయాలయ్యాయి. మాడెం నుంచి మైదాన ప్రాంతానికి మామిడి కాయలు తరలిస్తుండగా ప్రమాదం చోటు చేసుకుంది. గాయపడ్డ వారిని చింతపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు.

మన వైద్య విధానం దేశానికే ఆదర్శం



వడ్లపూడి కణితి పీహెచ్‌సీ వద్ద ప్రారంభోత్సవ శిలాఫలకం వద్ద పూజలు చేస్తున్న మంత్రి విడదల రజని

- సీఎం జగన్ హయాంలో ఆస్పత్రుల స్వరూపమే మారిపోయింది
- ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని

కూర్మన్నపాలెం: రాష్ట్రంలో అమలు చేస్తున్న వైద్య విధానం దేశానికే ఆదర్శంగా నిలిచిందని, ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత గ్రామస్థాయి నుంచి టీచింగ్‌స్థాయి వరకు అన్ని ఆస్పత్రులను అద్భుతంగా తీర్చిదిద్దారని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి విడదల రజిని అన్నారు. రూ.1.75 కోట్లతో నిర్మించిన వడ్లపూడి కణితి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఆస్పత్రుల్లో వసతులు మెరుగుపరచాలనే ఆలోచన కూడా చేయలేదన్నారు. వైఎస్సార్ సీపీ హయాంలో ప్రభుత్వ ఆస్పత్రులు కొత్త శోభను సంతరించుకున్నాయని చెప్పారు. ఆస్పత్రుల్లో ఇకపై ఇద్దరు మెడికల్ ఆఫీసర్లు విధుల్లో ఉంటారని తెలిపారు. ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలు, అటెండర్లు కాకుండా మొత్తం 14 మంది వైద్య సిబ్బంది ప్రజలకు వైద్య సేవలందిస్తారన్నారు. పీహెచ్‌సీలో ఇకపై 215 రకాల మందులు, 65 రకాల వైద్య పరీక్షలు చేస్తామని చెప్పారు. మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, కలెక్టర్ మల్లికార్జున, డీఎంహెచ్‌వో జగదీశ్వరరావు, వైద్యులు డాక్టర్ శివయ్య, స్వరూపారాణి, వైఎస్సార్ సీపీ గాజువాక కన్వీనర్ తిప్పల దేవన్‌రెడ్డి, 87వ వార్డు ఇన్‌చార్జి కోమటి శ్రీనివాసరావు, బొడ్డ గోవింద్, ఎన్నేటి రమణ, చుప్పా నాగరాజు, బలిరెడ్డి నాగేశ్వరరావు, చిత్రాడ వెంకటరమణ, కోమటి రమాదేవి, దుగ్గపు దానప్పలు, నమ్మి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సారాతో ఒకరి అరెస్టు



జి.మాడుగులలో సారాతో పట్టుబడిన వ్యక్తితో పోలీసులు

జి.మాడుగుల : అక్రమంగా నాటుసారా విక్రయించడానికి తరలిస్తున్న ఒక వ్యక్తిని పోలీసులు పట్టుకున్నారు. ఎమ్మార్వో కార్యాలయ జంక్షన్ వద్ద సోమవారం రాత్రి వాహనాలు తనిఖీ చేస్తున్న సమయంలో జి.మాడుగులకు చెందిన ఎ.రమణబాబు ఐదు లీటర్ల సారా విక్రయించడానికి తెస్తుండగా పట్టుబడినట్టు ఎస్‌ఐ శ్రీనివాస్ తెలిపారు. రమణబాబును అరెస్టు చేసి సారాను స్వాధీనం చేసుకొన్నామని, కేసు నమోదు చేసి కోర్టులో మంగళవారం హాజరుపర్చి రిమాండ్‌కు తరలించామని ఎస్‌ఐ తెలిపారు.

చిరుధాన్యాల పరిశ్రమలకు ప్రాసెసింగ్ యూనిట్లు



కార్యక్రమంలో మాట్లాడుతున్న లక్ష్మీనరసింహకుమార్

అనకాపల్లిటౌన్: చిరుధాన్యాల పరిశ్రమలకు ప్రాసెసింగ్ యూనిట్లు మంజూరు చేయనున్నట్టు ఎంఎస్ఎంఈ అడిషనల్ డైరెక్టర్ లక్ష్మీనరసింహకుమార్ తెలిపారు. చిరువ్యాపారాలు చేసుకునే యువతీయువకుల దరఖాస్తులను కేంద్రప్రభుత్వ వెబ్‌సైట్‌లో నమోదు చేసే కార్యక్రమం తుమ్మపాల శారదావ్యాలీ డెవలప్‌మెంట్ సమితి ప్రాంగణంలో మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ అచ్యుతాపురం మండలం పూడిమడకలో ఉన్న విమాన, ఓడరేవుల విడిపరికరాల తయారీ శిక్షణ కేంద్రంలో నిరుద్యోగ యువతీయువకులకు శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. ఈ శిక్షణకు పది, ఇంటర్, డిగ్రీ, డిప్లొమో, ఎంబీఏ ఉత్తీర్ణులైన వారు అర్హులన్నారు. క్యాంపస్ ఇంటర్వ్యూల ద్వారా ప్లేస్‌మెంట్ ఇవ్వనున్నట్టు చెప్పారు. సమితి కార్యదర్శి కర్రి జోగినాయుడు మాట్లాడుతూ యువతీయువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మహిళ మెడలో బంగారు వస్తువులు చోరీ

రోలుగుంట : బుచ్చింపేట గ్రామానికి చెందిన పాటూరి పార్వతి (35) మంగళవారం మధ్యాహ్నం గురంపేట మార్గంలో గల తన పొలం పాకల వద్దకు తన భర్త, రైతులకు గంపలో భోజనాలు తీసుకెళుతుండగా అటుగా వస్తున్న ఇద్దరు యువకులు ఆమె మెడలోని బంగారం పుస్తెల తాడు తదితర బంగారు వస్తువులు తెంపి పరారయ్యారు. దీంతో ఆమె లబోదిబోమని గ్రామంలోకి తిరిగి వచ్చింది. పోయిన బంగారు వస్తువుల విలువ రూ.1.50 లక్షల పైనే ఉంటుందని పార్వతి తెలిపింది. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేస్తానని తెలిపింది.

వైకుంఠవాసా.. అందుకో పాయసమయ్యా..



పొర్లుబండపై నుంచి పాయసాన్ని జారవిడుస్తున్న అర్చకులు

- సింహగిరిపై ఘనంగా వరదపాయసం సేవ
- పొర్లుబండ పైనుంచి పాయసాన్ని జారవిడిచిన అర్చకులు

సింహాచలం: సింహగిరిపై వైకుంఠవాసుడి సన్నిధిలో మంగళవారం వరదపాయసం సేవ విశేషంగా నిర్వహించారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలు బాగా పండాలని, ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని ఏటా సింహగిరిపై ఉన్న వైకుంఠవాసుడి మెట్టపై కొలువుదీరిన వైకుఠవాసుడి సన్నిధిలో పాయసం వండి, సమీపంలో ఉన్న పొర్లు బండపై నుంచి జారవిడుస్తుంటారు. దీనినే వరదపాయసం సేవగా అభివర్ణిస్తారు. దీనిలో భాగంగా మంగళవారం వరదపాయసం సేవని శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించారు. ఉదయం 8 గంటల నుంచి అర్చకులు పాంచరాత్ర ఆగమశాస్త్రాన్ని అనుసరించి పూజలు నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేతుడై కొలువుదీరిన వైకుంఠవాసుడి సన్నిధిలో విష్వక్సేనపూజ, పుణ్యాహవాచనం, పంచకలశ ఆవాహనం, పంచకలశ స్నపనం, విశేష ఆరాధన నిర్వహించారు. విరాట్‌పర్వ పారాయణ పఠనాన్ని చేశారు. అనంతరం అక్కడే వండిన పాయసాన్ని స్వామికి నివేదన చేశారు. అనంతరం సమీపంలో ఉన్న పొర్లు బండపై పాయసాన్ని జారవిడిచారు. భక్తులు పొర్లు బండపై నుంచి జారే పాయసాన్ని తీసుకుని ప్రసాదంగా స్వీకరించారు. ఆలయ స్థానాచార్యులు టి.పి.రాజగోపాల్, ప్రధాన అర్చకుడు గొడవర్తి శ్రీనివాసాచార్యులు, పురోహిత్ అలంకారి కరి సీతారామాచార్యులు, అర్చకులు, పారాయణదారులు, వేద పండితులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దేవస్థానం ఈవో వి.త్రినాథరావు, ట్రస్ట్‌బోర్డు సభ్యులు సంపంగి శ్రీనివాసరావు, సువ్వాడ శ్రీదేవి, ముడుండి రాజేశ్వరి, దశమంతుల రామలక్ష్మి, వారణాసి దినేష్‌రాజ్ పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Services

GOLD LOANS

- లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 10745]
- బంగారం బ్యాంకులలో, ఇతర సంస్థలలో ఉన్నవి విడిపించి, ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును.స్పాట్‌క్యాష్✆ 8886 177 699 [B-1165678]

OLD AGE HOME

- Elder Home గాజువాక & అక్కయ్యపాలెం వృద్ధుల ఆశ్రమం. వృద్ధులకు మంచాన వున్న వారికి మంచి వాతావరణం, ఆరోగ్యకరమైన భోజనం 24 గం॥ వైద్యసేవలు. హోమ్‌కేర్ సర్వీస్ కలదు. ఫోన్: 87904 49799, 90103 92178 [V- 794657]

Wanted

- Wanted NET / Xerox Operator. Part / Full Time. Attractive Salary. Sai Net, RTC Complex, Dwarakanagar, Vizag-16. Ph : 98482 81659, 90009 20204 [V- 1966]
- భారత్ బ్యాంకులో టెలీకాలర్స్‌గా పనిచేయుటకు తెలుగులో ధారాళంగా మాట్లాడగల 10వ తరగతి చదివిన 23సం॥ లోపు యువతీలు కావలెను. ఫోన్ : 98855 52945 [V- 794567]
- Wanted Teachers for VIII - X (English Biology) & LKG - V (Eng, EVS with English Fluency). Little Garden School, Town Kotha Raod , Near Reading Room. Ph : 98486 97336 [V- 6164]
- ప్రముఖుల ఇళ్ళ వద్దనే ఉండి వృద్ధులను, బెడ్ పేషెంట్లను చూసుకొనుటకు M/F కేర్ టేకర్స్, ఆయాలు, నర్సులు కావలెను. జీతం 14-20K, వసతి + భోజనం, VJA ✆ 91608 35559, 78158 35561 [B-183]
- NBFC / బ్యాంకింగ్‌లో వర్క్ చేయుటకు టెలీకాలర్స్ (F) Exp : 1 Yr. MS Office రావాలి & Recovery Executives (M) కావలెను. ఫోన్ : 95812 82238, 89850 39037 [V- 794645]
- Wanted Female Teachers For Classes 1st to 4th Std, Computer Operator. Old Post Office. Cont : 95811 26947 [V- 794655]
- K.G.H. దగ్గర్లో గల ప్రముఖ డెంటల్ క్లీనిక్‌లో పనిచేయుటకు B.D.S డాక్టర్ కావలెను. & హాస్పటల్ లీజుకు కూడా కలదు. ఫోన్ : 98885 03666 [V- 3030]
- హరేకృష్ణ హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ కావలెను. ఫ్రీ వసతి+భోజనం, జీ: 18K హైదరాబాద్ : 9640258899, విజయవాడ: 9640648899 [HA-337]
- ప్రముఖ బ్యాంకుల యందు కాంట్రాక్టు/ ఔట్ సోర్స్‌లో వర్క్ చేయడానికి ఫిమేల్ స్టాఫ్ అ॥కా॥ ను. జీ: 15k-34k. ఇంట్రెస్ట్ ఉన్నవారు డిటేల్స్ వాట్సాప్ చేయండి. ఫోన్ : 6281159171 [HA-29751]

www.sakshi.com

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించినపిదప ప్రతిస్పందించాల్సి ఉదిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సాక్షి క్లాసిఫైడ్స్ లలితానగర్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం - 16.

అనకాపల్లి	:9010546644
యలమంచిలి	:9951602901
చోడవరం	:9010210265
నర్సీపట్నం	:9010234557
పాడేరు	:9010973030

విశాఖపట్నం, అనకాపల్లి + అల్లూరి జిల్లా
నాలుగు లైన్లు రూ.475/-
అదనపు లైను రూ.100/-
+ 5% జి.ఎస్.టి. అదనం

కెనరా బ్యాంక్ Canara Bank
ద్వారకానగర్ బ్రాంచ్ (2424)
ద్వారకానగర్, విశాఖపట్నం-530016, ఆంధ్రప్రదేశ్.
☎ 0891-2547933, 2547985, 8331015611

స్థిరాస్తులు అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన కెనరా బ్యాంక్, ద్వారకానగర్ బ్రాంచ్ వారికి ఋణగ్రహీత(లు)/హామీదారు(లు): M/s శౌర్య కన్‌స్ట్రక్షన్స్ ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్టనర్: శ్రీ యద్దాల మధుసూధన్ రెడ్డి, తండ్రి: సుందర రామిరెడ్డి, శ్రీ యద్దాల మధుసూధన్ రెడ్డి, తండ్రి: సుందర రామిరెడ్డి, మరియు శ్రీమతి. వై. మల్లికా మధు, భర్త: వై. మధుసూధనరెడ్డి వారు తేది 31.05.2023 నాటికి చెల్లించవలసిన కాంట్రాక్చ్యువల్ బకాయి రూ.4,43,10,061.74/- (అక్షరాల నాలుగు కోట్ల నలభై మూడు లక్షల పది వేల అరవై ఒక్క రూపాయలు మరియు డబ్బై నాలుగు పైసలు) ఈ మొత్తమే కాకుండా దిగువ వివరించిన సెక్యూరిటీలకు బ్యాంక్ గ్యారంటీ క్రింద రూ. 50,00,000.00 ఇవ్వడమైనది + తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు కలిపి మొత్తమును రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్, విశాఖపట్నం రీజనల్ ఆఫీసు-I అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతిక స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు ఛార్జ్/తనఖాపెట్టిన దిగువ వివరించిన స్థిరాస్తిని తేది 24.07.2023 న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని ప్రజానీకానికి మరియు ముఖ్యంగా పైన తెలిపిన ఋణగ్రహీతలు, హామీదారులకు తెలియజేయడమైనది.

ఇ-వేలం తేది & సమయం: 24.07.2023, ఉ॥ 11.30 గం.లకు

రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును ఆర్.టి.జి.ఎస్ / నెఫ్ట్ / ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా కెనరా బ్యాంక్, ద్వారకానగర్ బ్రాంచ్ అకౌంట్ నెం: 209272434, IFSC Code: CNRB0002424 వారికి తేది: 21.07.2023, సా॥ 5.00 గం.ల లోపుగా చెల్లించవలెను.

ఒకవేళ ఎన్‌కంబ్రెన్స్‌లు ఏమైనా ఉన్నచో వాటితో కలిపి స్థిరాస్తి వివరములు:

ఆస్తి నెం.1: ఐటమ్ నెం-1: విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, విశాఖపట్నం సబ్- రిజిస్ట్రేషన్ జిల్లా, చిన వాల్తేరు గ్రామం, ఎస్.నెం. 20, ఎమ్.వి. పాలెం లే-అవుట్, ఫ్లాట్ నెం. ఎమ్.ఐ.జి. 13/10, అసెస్‌మెంట్ నెం. 36035, డోర్ నెం. 2-37-2, మొత్తం 289 చ॥గ॥ లేదా 241.60 చ॥మీ॥ విస్తీర్ణంలో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు ½ వ వాటా 144.5 చ॥గ॥ స్థలంతో అందులో బిల్డింగ్‌లోని 1200 చ॥అ॥ విస్తీర్ణం గల 1వ అంతస్తు యావత్తు. హద్దులు: తూర్పు: సెక్టార్ 10 ఎమ్.వి.పాలెం లే-అవుట్ నందు హెచ్ఐజి ఫ్లాట్ నెం.14 & 15, దక్షిణం: 24 అ॥ వెడల్పు రోడ్డు, పడమర: ఎమ్.వి.పాలెం లే-అవుట్ నందు ఎమ్ఐజి ఫ్లాట్ నెం. 14/10, ఉత్తరం: ఎమ్.వి.పాలెం లే-అవుట్ నందు ఎమ్ఐజి ఫ్లాట్ నెం.12/10.
ఐటమ్ నెం-2: విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, విశాఖపట్నం సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా, చిన వాల్తేరు గ్రామం, ఎస్.నెం. 20, ఎమ్.వి. పాలెం లే-అవుట్, ఫ్లాట్ నెం. ఎమ్.ఐ.జి. 13/10, అసెస్‌మెంట్ నెం. 36035, డోర్ నెం. 2-37-2, మొత్తం 289 చ॥గ॥ లేదా 241.60 చ॥మీ॥ విస్తీర్ణంలో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు ½ వ వాటా 144.5 చ॥గ॥ స్థలంతో అందులో బిల్డింగ్‌లోని 1200 చ॥అ॥ విస్తీర్ణం గల గ్రౌండ్ ఫ్లోర్ యావత్తు. హద్దులు: తూర్పు: సెక్టార్ 10 ఎమ్.వి.పాలెం లే-అవుట్ నందు హెచ్ఐజి ఫ్లాట్ నెం.14 & 15, దక్షిణం: 24 అ॥ వెడల్పు రోడ్డు, పడమర: ఎమ్.వి.పాలెం లే-అవుట్ నందు ఎమ్ఐజి ఫ్లాట్ నెం. 14/10, ఉత్తరం: ఎమ్.వి.పాలెం లే-అవుట్ నందు ఎమ్ఐజి ఫ్లాట్ నెం.12/10.

రిజర్వు ధర: రూ. 2,89,56,000/- ధరావత్తు సొమ్ము: రూ. 28,95,600/-

ఆస్తి నెం.2: విశాఖపట్నం రిజిస్ట్రేషన్ సబ్-జిల్లా, విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, మద్దిలపాలెం గ్రామం, చైతన్యనగర్, ఎస్.నెం. 55/1ఎ3ఎ పార్టు, రెండు ఐటమ్స్‌లో మొత్తం విస్తీర్ణం 457.5 చ॥గ॥ లేదా 382.529 చ॥మీ॥ ఖాళీ స్థలం. హద్దులు: 1వ ఐటమ్: 400 చ॥గ॥ లేదా 334.452 చ॥మీ॥ విస్తీర్ణం గల స్థలానికి హద్దులు: తూర్పు: గుడ్ల రాజన్న రెడ్డి స్థలం మరియు 2వ ఐటమ్ స్థలం, దక్షిణం: 3 అ॥ వెడల్పు నడక దారి మరియు జగన్నాథ అప్పల కొండ మరియు సాడి అప్పాయమ్మ యొక్క స్థలం, పడమర: ఎస్.నెం 55/1బిలో గుడ్ల యర్రయ్య యొక్క ఖాళీ భూమి, ఉత్తరం: దేవి ప్లాజా అపార్ట్‌మెంట్స్. 2వ ఐటమ్: 57.5 చ॥గ॥ లేదా 48.072 చ॥మీ॥ విస్తీర్ణం గల స్థలానికి హద్దులు: తూర్పు: 30 అ॥ వెడల్పు రోడ్డు మరియు టిన్ షీట్ షెడ్, దక్షిణం: టిన్ షీట్ షెడ్ మరియు గుడ్ల గణేష్ రెడ్డియ యొక్క స్థలం, పడమర: 1వ ఐటమ్ స్థలం, ఉత్తరం: దేవి ప్లాజా అపార్ట్‌మెంట్స్.

రిజర్వు ధర: రూ. 3,56,37,000/- ధరావత్తు సొమ్ము: రూ. 35,63,700/-

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్, ద్వారకానగర్ బ్రాంచ్, ఛీఫ్ మేనేజర్ గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 0891-2547933, 8331015611.
ఇ-వేలం విధానం కొరకు సర్వీస్ ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ ఇన్‌బ్యాంక్ కంప్యూటర్ సర్వీసెస్ లిమిటెడ్, ఫోన్ నెంబర్లు: +91 080 2346 9661, 9444805621, 8553643144. వెబ్ పోర్టల్: "https://indianbankseauction.com"

తేది: 23.06.2023, ప్రదేశం: విశాఖపట్నం | సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

यूनियन बैंक Union Bank of India
చంద్రమౌళినగర్ బ్రాంచ్ (పూర్వము ఆంధ్రా బ్యాంక్), డి.నెం.4-18-29, [illegible], చంద్రమౌళినగర్, గుంటూరు. ఫోన్ : 0863-2355244.
E-mail: ubin0810363@unionbankofindia.bank

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

[illegible] ... ది.28-06-2023 నాటికి రూ.98,62,988.61 పై ... పూర్వం ఆంధ్రాబ్యాంకు, ఇప్పుడు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, చంద్రమౌళినగర్ బ్రాంచి వారిచే ఇ-వేలం ద్వారా ది.10-08-2023న [illegible]

ఋణగ్రహీత(లు)/ సహహామీదారు(లు)/ తనఖాదారు(లు)/ హామీదారు(లు) : 1) శ్రీ దమ్మాలపాటి శివనాగ ప్రతీక్, తండ్రి : శ్రీ డి. సత్యనారాయణ, డి.నెం.4-20-41/ఎ/1, రోజ్ విల్లా, సిద్ధార్థ నగర్, 6వ లైను, గుంటూరు-522006, ఆంధ్రప్రదేశ్, తనఖాదారు(లు) : 1) శ్రీ దమ్మాలపాటి శివనాగ ప్రతీక్, తండ్రి : శ్రీ డి. సత్యనారాయణ, డి.నెం.4-20-41/ఎ/1, రోజ్ విల్లా, సిద్ధార్థ నగర్, 6వ లైను, గుంటూరు-522006, ఆంధ్రప్రదేశ్, 2) శ్రీ దమ్మాలపాటి రవితేజ, తండ్రి : సత్యనారాయణ, డి.నెం.43-9-184/1, సుబ్బలక్ష్మి నగర్, శ్రీ కన్యా థియేటర్ ఎదురు, రైల్వే న్యూ కాలనీ, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్, సహహామీదారు/హామీదారు(లు) : శ్రీ దమ్మాలపాటి రవితేజ, తండ్రి : సత్యనారాయణ, డి.నెం.43-9-184/1, సుబ్బలక్ష్మి నగర్, శ్రీ కన్యా థియేటర్ ఎదురు, రైల్వే న్యూ కాలనీ, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్.

[illegible]

స్థిరాస్తి వివరములు : విశాఖపట్నం, జీవీఎంసీ, [illegible] గ్రామము, సుబ్బలక్ష్మి నగర్ ఏరియా, జోన్-2, వార్డు నెం.31, [illegible] డి.నెం.43-184/1, ప్లాట్ నెం.20 & 21, టి.యస్.నెం.321, 322 & 323, టి.పి.నెం.5/59, ఫ్లాట్ నెం.31 పార్ట్ నందు 190 చ॥గ॥ల విస్తీర్ణముగల [illegible] గ్రౌండ్ మరియు 4 అంతస్తులు గల [illegible] కమర్షియల్ బిల్డింగ్ [illegible] : 75 అ॥ల మున్సిపల్ కార్పొరేషన్ రోడ్.

రిజర్వుధర : రూ.2,79,43,500/- ధరావత్తు సొమ్ము : రూ.27,95,000/- బిడ్ పెంపుదల : రూ.1,00,000/-

[illegible] www.unionbankofindia.com /https://www.ibapi.in [illegible]

[illegible] 30 రోజుల అమ్మకం నోటీసు. [illegible]

ప్రదేశం : గుంటూరు, తేది : 27-06-2023 | [illegible]